# జిల్లాలో యూరియా ఎరువులకు ఎలాంటి కొరత లేదు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:** జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ లో రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యాసంగి పంటల సాగును దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో యూరియా సరఫరా చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు.ప్రస్తుత యాసంగి కాలంలో జిల్లాలో మొక్కజొన్న , వరి ప్రధాన పంటలుగా సాగు అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో మొక్కజొన్న పంట 38,500 ఎకరాల్లో, వరి పంట

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 31 | డిసెంబర్ | 2025 | పేజీలు : 6










సింగరేణి భవన్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఐఎన్ టీయూసీ నేతల చొరబాటు సమావేశాల వివాదం రాష్ట్ర ప్రభుత్వ స్థాయికి చేరడంతో, ప్రభుత్వ పెద్దలు ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి చెడు పేరు తెచ్చేలా ఎలాంటి అనైతిక చర్యలకూ తావివ్వబోమని స్పష్టంగా చెప్పతూ, కాంగ్రెస్ పార్టీకి అనుబంధమైన ఐఎన్ టీయూసీ నేతలను పిలిపించి గట్టిగా మందలించినట్టు సమాచారం. సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో హద్దులు దాటే వ్యవహారాలు చేస్తే ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించబోదని, ఎవరి పరిధిలో వారు ఉండాల్సిందేనని ప్రభుత్వ పెద్దలు తేల్చిచెప్పినట్టు తెలిసింది. ఈ వ్యవహారంపై డిప్యూటీ సీఎం సంబంధిత నేతలను తమ కార్యాలయానికి పిలిపించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## ప్రభుత్వానికి మరక అంటిస్తే...

2 లో..

# ఉపేక్షించబోము..!!

● సింగరేణి వివాదంపై ఐఎన్ టీయూసీ నేతలకు, అధికారులకు ప్రభుత్వ పెద్దల మందలింపు..! ● ఇరు వర్గాల వ్యవహారంపై డిప్యూటీ సీఎం సీరియస్.. ● 'ఓవర్ రీచ్ నాట్ అక్సెప్టబుల్' అంటూ అధికారులకు వార్నింగ్.. ● "స్టే విథిన్ లిమిట్స్.. అదర్ వైజ్ టేక్ యాక్షన్స్" అని నేతకు హెచ్చరిక ● ఆ సంఘ నేతపై వేటుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం.. ● సంబంధిత అధికారిపై చర్యలకు కార్మికుల డిమాండ్ ● ప్రజాజ్యోతికి ప్రశంసల వెల్లువ..

- కనుల పండువగా ఉత్తర ద్వార దర్శనం
- స్వామివారిని వీక్షించి పరవశించిన భక్తులు
- శ్రీరామనామస్మరణతో మార్మోగిన భద్రగిరి
- భద్రాచలంలో అట్టహాసంగా వైకుంఠ ఏకాదశి

# వైకుంఠ రామా.. నీ దర్శనం ముక్కోటి పుణ్యఫలం



2 లో..

# భద్రతే లక్ష్యం... బాధ్యతగా న్యూ ఇయర్ వేడుకలు జరపాలి

### ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు..... ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి):** 2026 నూతన ఆంగ్ల సంవత్సరం సమీపిస్తున్న నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి సంతోషం, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ



మిగతా 2 లో...

# జిల్లాలో యూరియా ఎరువులకు ఎలాంటి కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి...)

8,750 ఎకరాల్లో సాగు అయిందని వెల్లడించారు. వరి నాట్లు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, ఈ విస్తీర్ణం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు.ఈ విస్తీర్ణానికి అనుగుణంగా జిల్లాలో యూరియా అవసరాన్ని అంచనా వేసి సరఫరా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాకు మొత్తం 38,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవగా, అందులో 8,750 మెట్రిక్ టన్నులు ఇప్పటికే సరఫరా అయ్యాయని తలిపారు. ప్రస్తుతం జిల్లాలోని గోదాముల్లో 1,35,800 బస్తాల యూరియా నిల్వలు ఉన్నాయని, అదనంగా 1,51,200 బస్తాల యూరియా త్వరలో జిల్లాకు చేరుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కావున రైతులు ఎవరూ యూరియా కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు, అవసరమున్న చోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పి ఎ సి ఎస్) ద్వారా రైతులకు నిరంతరంగా యూరియా సరఫరా చేయనున్నట్లు తెలిపారు.రైతులు అవసరానికి మించి యూరియా ముందుగానే కొనుగోలు చేసి నిల్వ చేయరాదని , నిల్వ చేయడం వలన ఇతర రైతుల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని అన్నారు, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు, యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులను అప్రమత్తం చేశామని ,అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భద్రతే లక్ష్యం... బాధ్యతగా న్యూ ఇయర్ వేడుకలు జరపాలి

(మొదటి పేజీ తరువాయి...)

వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. అయితే ఉత్సాహంతో పాటు బాధ్యత కూడా అవసరమని పేర్కొన్న ఆయన, డిసెంబర్ 31 రాత్రి శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రహదారులపై అల్లరి, అనవసర గొడవలు, శబ్ద కాలుష్యానికి దారి తీసే కార్యక్రమాలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తూ, పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో 2026 నూతన సంవత్సరాన్ని స్వాగతించాలని కోరారు.










సింగరేణి భవన్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఐఎన్ టీయూసీ నేతల చొరబాటు సమావేశాల వివాదం రాష్ట్ర ప్రభుత్వ స్థాయికి చేరడంతో, ప్రభుత్వ పెద్దలు ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించినట్టు తెలుస్తోంది. ప్రభుత్వానికి చెడు పేరు తెచ్చేలా ఎలాంటి అనైతిక చర్యలకూ తావివ్వబోమని స్పష్టంగా చెప్పతూ, కాంగ్రెస్ పార్టీకి అనుబంధమైన ఐఎన్ టీయూసీ నేతలను పిలిపించి గట్టిగా మందలించినట్టు సమాచారం. సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో హద్దులు దాటే వ్యవహారాలు చేస్తే ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించబోదని, ఎవరి పరిధిలో వారు ఉండాల్సిందేనని ప్రభుత్వ పెద్దలు తేల్చిచెప్పినట్టు తెలిసింది. ఈ వ్యవహారంపై డిప్యూటీ సీఎం సంబంధిత నేతలను తమ కార్యాలయానికి పిలిపించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## ప్రభుత్వానికి మరక అంటిస్తే...

# ఉపేక్షించబోము..!!

● సింగరేణి వివాదంపై ఐఎన్ టీయూసీ నేతలకు, అధికారులకు ప్రభుత్వ పెద్దల మందలింపు..! ● ఇరు వర్గాల వ్యవహారంపై డిప్యూటీ సీఎం సీరియస్.. ● 'ఓవర్ రీచ్ నాట్ అక్సెప్టబుల్' అంటూ అధికారులకు వార్నింగ్.. ● "స్టే వితిన్ లిమిట్స్.. అదర్ వైజ్ టేక్ యాక్షన్స్" అని నేతకు హెచ్చరిక ● ఆ సంఘ నేతపై వేటుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం.. ● సంబంధిత అధికారిపై చర్యలకు కార్మికుల డిమాండ్ ● ప్రజాజ్యోతికి ప్రశంసల వెల్లువ..

సింగరేణి భవన్ లో జరిగిన పరిణామాల వల్ల ప్రభుత్వం అనవసరంగా ఇబ్బంది పడాల్సి వస్తోందని, ఇలాంటి చర్యలు కొనసాగితే రాజకీయంగా, పరిపాలనాపరంగా తాము ఎలాంటి రక్షణ ఇవ్వబోమని స్పష్టమైన హెచ్చరిక ఇచ్చినట్టు సమాచారం. ట్రేడ్ యూనియన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల పరిపాలనలో జోక్యం పెంచే ప్రయత్నాలు ఏ పరిస్థితుల్లోనూ ఆమోద యోగ్యం కాదని వారు స్పష్టంగా పేర్కొన్నట్టు తెలిసింది. అదే సమయంలో, ఈ వివాదానికి కారణమైన సింగరేణిలోని కొందరు సంబంధిత అధికారులు కూడా ప్రభుత్వ పెద్దల ఆగ్రహానికి గురైనట్టు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన అంశంపై వివరణ కోరుతూ, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. ప్రభుత్వానికి మరక తెచ్చే విధంగా ఎవరు వ్యవహరించినా, వారు యూనియన్ నేతలైనా, అధికారులు అయినా చర్యలు తప్పవని ప్రభుత్వ పెద్దలు హెచ్చరించినట్టు సమాచారం. ఈ పరిణామంతో సింగరేణి భవన్ వివాదం కొత్త మలుపు తిరిగినట్టయింది. ఇప్పటివరకు యూనియన్ వాయిస్ లు, కార్మిక సంఘాల విమర్శలకే పరిమితమైన ఈ అంశం, ఇప్పుడు నేరుగా ప్రభుత్వ జోక్యానికి దారి తీసిందన్న భావన అందరిలోనూ బలంగా వ్యక్తమవుతోంది. ప్రభుత్వ పెద్దల మందలింపులు, హెచ్చరికల నేపథ్యంలో సింగరేణిలో ఇకపై రాజకీయ జోక్యం ఎంతవరకు తగ్గుతుందన్నది, సంబంధిత అధికారులు, యూనియన్ నేతలు తీసుకునే తదుపరి అడుగులపైనే ఆధారపడి ఉంటుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా, ఈ వివాదంపై కొన్ని కార్మిక సంఘాలు, కార్మిక వర్గాలు గట్టిగా పట్టుబడుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై తప్పకుండా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ దశలో చర్యలు తీసుకోకపోతే ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, ఇప్పుడే.. ఇక్కడి నుంచే.. బ్రేక్ వేయాలని స్పష్టం చేస్తున్నారు. అదే విధంగా, ఈ అనైతిక చర్యలకు పాల్పడ్డ యూనియన్ సంఘ నేతలపై కూడా ట్రేడ్ యూనియన్లకు వర్తించే చట్టాల ప్రకారం కొంతకాలం పాటు సింగరేణి సంబంధిత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా పరిమితులు విధించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉదాహరణాత్మక చర్యలు లేకపోతే యూనియన్ పేరుతో అధికారం దుర్వినియోగం కొనసాగుతుందన్న ఆందోళనను వ్యక్తం చేస్తూ... యాజమాన్యం, ప్రభుత్వం ఈ అంశాన్ని ఏమాత్రం తేలికగా తీసుకోకూడదని కార్మిక వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. సింగరేణిలో సంఘ నేతల అనైతిక చొరబాటును బలంగా బయటపెట్టి, రాజకీయ జోక్యాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని "ప్రజాజ్యోతి" స్పష్టంగా ముందుకు తీసుకొచ్చిందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎవరి హద్దుల్లో వారు ఉండాలన్న మౌలిక సూత్రాన్ని కూడా ఈ కథనాల ద్వారా ప్రజాజ్యోతి గుర్తు చేసిందని వారు ప్రశంసిస్తున్నారు. ఇదే సందర్భంలో మరో కీలక అంశం కూడా తెరపైకి రావడానికి రంగం సిద్ధమవుతోంది. సింగరేణి భవన్ ను కేంద్రంగా చేసుకుని సాగుతున్న 'భాస్కరు'డి అవినీతి లీలలు ఏమిటి? అలాగే 'ప్రసాదు'ని పేరిట సాగుతున్న పైరవీల పంపకాలు, లావాదేవీల వెనుక అసలు కథ ఏంటి? అసలు ఈ ఇరువురి కలయికలో భవన్ కేంద్రంగా జరుగుతున్న వ్యవహారాల్లో ఎవరి పాత్ర ఎంత వరకు ఉంది? అనే ప్రశ్నలకు సమాధానాలు ఇంకా బయటకు రావాల్సి ఉంది. దీంతో ఈ వివాదంతో మొదలైన దుమారం ఇక్కడితో ఆగదని, సింగరేణి భవన్ చుట్టూ దాగి ఉన్న మరిన్ని లోతైన వ్యవహారాల వైపే దారి తీస్తోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అవినీతి గుట్టు, పైరవీల అసలు ముఖచిత్రం ఏమిటన్నది వెలికితీయడానికి ఇకపై మరో ప్రత్యేక కథనంతో...



# వైకుంఠ రామా..నీ దర్శనం ముక్కోటి పుణ్యఫలం

**భద్రాచలం ,డిసెంబర్ 30,ప్రజాజ్యోతి :** వేదపండితుల మంత్రోచ్చరణలు.. ధూపదీపాల నడుమ.. జయజయ గంటలు మోగుతుండగా.. రామయ్య స్వామి గరుడ వాహనంపై, సీతమ్మవారు గజవాహనంపై, లక్ష్మణస్వామి హనుమత్ వాహనంపై వేంచేశారు. దివ్యతేజంతో వెలుగొందుతున్న స్వామి వారు ఉత్తర ద్వారంలో దర్శనమివ్వగా.. వేకువజాము నుంచే ఎదురుచూస్తున్న భక్తులు కనులారా వీక్షించి తన్మయత్వం పొందారు. విద్యుత్ దీపాలతో మిరిమిట్లు గొల్పుతున్న రామాలయ ప్రాంగణం.. పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణం.. భక్తుల జయజయ ధ్వానాలు, శ్రీరామనామస్మరణ వెరసి భద్రగిరి భూలోక వైకుంఠంగా మారింది. ముక్కోటిని పురస్కరించుకుని మంగళవారం తెల్లవారు జామున శ్రీసీతారామ చంద్రస్వామివారిని దర్శించుకుని భక్తులు పరవశించారు.

**ధూప, దీప, నైవేద్యాల నడుమ..**

సరిగ్గా ఉదయం 5 గంటలకు జేగంటలు మోగు తుండగా వేదఘోష నడుమ వైకుంఠ ద్వారం తలుపులు తెరుచుకున్నాయి. ప్రత్యేకంగా అలంక రించిన ఉత్తర ద్వారంలో ధూప, దీప, నైవేద్యాల నడుమ శ్రీ సీతారామ లక్ష్మణ సమేతంగా రామయ్య స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. గంటసేపు ఉత్తర ద్వారంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. నివేదన, ఫల నైవేద్యం, మంత్రపుష్పం సమర్పించారు. ఆ తర్వాత వేదపారాయణం జరిపారు.

**భద్రాచలంలో అట్టహాసంగా వైకుంఠ ఏకాదశి...**

రుగ్వేద, యజుర్వేద, సామ, అధర్వణ వేదాలను పండింతులు పఠించారు. అనంతరం 108 ఒత్తుల తో స్వామివారికి హారతి ఇచ్చారు. శరణాగతి, దం డకం అనంతరం ద్వార దర్శనం ప్రాశస్త్యాన్ని దేవ స్థానం అర్చకులు వివరించారు. వైభవంగా తిరువీధి సేవ ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన అనంతరం శ్రీసీతారామలక్ష్మణ సమేతుడైన స్వామివారు తిరు వీధి సేవకు బయలుదేరి వెళ్లారు. గరుడ వాహనం పై స్వామి వారు, గజ వాహనంపై సీతమ్మవారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి వారు రాజవీధి మీదుగా తాతగుడి వరకు తిరువీధి సేవకు వెళ్లగా, వారికి ముందు చలవ చపంలపై ఆండాళ్, ఆళ్వార్ దేవతలు ఊరేగారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ స్వామివారి తిరువీధి సేవ వైభవంగా జరిగింది. వందలాది మంది భక్తులు వెంట నడువ గోవిందరాజ ఆలయం వరకు వెళ్లిన స్వామివారు ప్రత్యేక పూజలు అందుకుని, తిరిగి రాజ వీధి మీదుగా గ్రామ పదర్శన చేసి ఆలయానికి చేరుకున్నారు.ఈ వేడుకకు భద్రాచలం, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐ టి డి ఏ పి ఓ రాహుల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.

**వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయగలిగామని తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణలో సహకరించిన జిల్లా యంత్రాంగానికి, భక్తులకు, పాత్రికేయులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.







# రామాలయ భజన మందిరం ఆలయంలో
# ఘనంగా ఉత్తర వైకుంఠ ద్వార దర్శనం

- శ్రీరామ నామ స్మరంతో మరుమోగిన రామాలయం
- ప్రత్యేక పూజలు చేసిన చలువాది దంపతులు





**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణ పరిధిలోని శ్రీరామాలయ భజన మందిరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఉత్తర ద్వారా వైకుంఠ దర్శనం భక్తులకు కనువిందు చేసింది, ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వంశీ మురళి ఆచార్యులు ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామి వారి విశిష్టత గురించి తెలియజేసి అష్టోత్తర శతనామావళి పూజలు జరిపించారు, ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారామ చంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడుతూ కనిపించింది ఆలయానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని సౌకర్యాలను పర్యవేక్షించారు, ముక్కోటి ఉత్సవాలకు మాజీ ధర్మకర్త వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ రాజ్యలక్ష్మి దంపతులు , తిరుప్పావై కమిటీ సభ్యులు రామభక్తులు స్వామి వారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు, ముక్కోటి ఉత్సవాలకు సంబంధించి భజన మందిరం రామాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ ఈవో రజినికుమారి పర్యవేక్షించారు, ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది కాశీ ,శివ, నరసమ్మ భక్తులతో పాటు పలువురు వ్యాపార వక్తలు పాల్గొన్నారు.

## పిడిఎస్ యు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : ప్రేమ్ కుమార్



**గుండాల ప్రజా జ్యోతి డిసెంబర్ 30.** జనవరి 5 6 7 తేదీలలో వరంగల్ లో జరిగే పిడిఎస్ యు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగిందని ఆయన నా ప్రకటనలో కోరారు విద్యార్థి చరిత్రలో పిడిఎస్యు అనేక ఉద్యమాలు నిర్వహించి ఉద్యమాల నేపథ్యంలో అనేక విద్యా సమస్యలను పరిష్కరించడం జరిగిందని పోరాటాల ఫలితంగా అనేక విద్య చట్టాలను కాపాడుకోవడం జరిగిందన్నారు ఈ ఉద్యమాల కాలంలో అనేకమంది విద్యార్థి నేతలు అమరులయ్యారని ఆ ప్రకటనలో కోరారు పాలకవర్గాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు వరంగల్ లో జరిగే 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో షాహిద్ రాహుల్ రామకృష్ణ హేమంత్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి దయ ప్రజలపై ఉండాలి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన





**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):** గ్రామ ప్రజలపై రాములోరి దయ ఎల్లప్పుడూ ఉండాలని సర్పంచ్ పూనెం సూరమ్మ ఆకాంక్షించారు. మండలంలోని పాయకారి యానాంబైలు గ్రామంలో సీతారామాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామస్తుల సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సూరమ్మ మాట్లాడుతూ,గ్రామంలో సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో ఆనందకరమని పేర్కొన్నారు. రాములోరి కృపతో గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. పంచాయతీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.అందరి భాగస్వామ్యంతో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి, ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ శుభకార్యంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని గ్రామస్తులు తెలిపారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా: ముత్యమాచారి



**గుండాల ప్రజా జ్యోతి డిసెంబర్. 30.** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు కూడా ముత్యమాచారి ఒక ప్రకటనలో తెలిపారు మంగళవారం ప్రకటన విడుదల చేశారు 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త నుంచి మండల అధ్యక్షునిగా పని చేసి పార్టీకి కృషి చేశానని తన వ్యక్తిగత కారణాల రిక్య అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తూ నిర్ణయం తీసుకున్నానని ఆ ప్రకటనలో తెలిపారు తనకు సహకరించిన కార్యకర్తలకు నాయకులకు ధన్య వాదాలు తెలిపారు నేటి నుంచి సామాన్య కార్యకర్తగా కొనసాగుతానని ఆ ప్రకటనలో తెలిపారు.

## పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేనిని పరామర్శ

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:** పెద్దమ్మతల్లి దేవాలయం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా ఖమ్మంలో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్న బాలినేని నాగేశ్వరరావును మంగళవారం రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాగేశ్వరరావు త్వరగా కోలుకొని పెద్దమ్మ గుడి ఆలయంలో భక్తులకు సేవలందించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, కోండం వెంకన్న గౌడ్, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, వై వెంకటేశ్వర్లు( వై.వి) చింతా నాగరాజు, మాలోత్ కోటినాయక్, డిష్ నాగేశ్వరరావు, భావ్ సింగ్, కూరాకుల వెంకన్న, సోములగూడెం ఉప సర్పంచ్ ఎలికా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి



**ఇల్లందు, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:** ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యం గా నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని సూచించారు. యువకులు ద్విచక్ర వాహనాలపై ప్రమాదకర విన్యాసాలు, అతి శబ్దాలు చేస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేయవద్దని, అలా చేస్తే వాహనాలను స్వాధీనం చేసుకోని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించిస్తే కేసులు నమోదు చేస్తామని, గొలుసుకట్టు దుకాణాలల్లో మద్యం విక్రయించిన, సేవించినా కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఇల్లందు నలు వైపులా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు.మద్యం సేవించి పోలీసులకు దొరికిన జైలుకు వెళ్లాల్సి వస్తుందని, సంతోష సమయాన్ని పోలీస్ స్టేషన్ లో గడపవద్దని సూచించారు. అదేవిదంగా స్త్రీలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించవద్దని, ఆనందం కోసం ఇతరులకు ఇబ్బందులకు గురి చేయవద్దని తెలిపారు. ఇల్లందు పట్టణ, మండల ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## జిల్లాస్థాయి ఆటల పోటీలో సత్తా చాటిన విద్యార్థులు



**గుండాల ప్రజా జ్యోతి డిసెంబర్ 30.** పాల్వంచలో నిర్వహించిన ఆటల పోటీలలో గుండాల గురుకుల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు మంగళవారం పాల్వంచలో జిల్లాస్థాయి వాలీబాల్ కోకోలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదగా పథకాలు అందుకున్నారు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రానికి ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ ఇస్లావత్ సురేష్ అభినందనలు తెలిపారు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో గెలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## సుందరయ్య కాలనీలో ఎన్ఎస్ఎస్ శిబిరం





**చర్ల, డిసెంబర్ 30(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ వాల్లింటిర్లు రెండవ రోజు ప్రత్యేక శీతాకాల శిబిరం లో భాగంగా సుందరయ్య కాలనీలో జి.పి.ఎస్ స్కూల్ వెనుక రోడ్డు సుమారు 300 మీటర్లు వర్షాకాలంలో నీట మునిగి సైడ్ డ్రైనేజీ లేక ప్రజలు విద్యార్థులు అవస్థలు పడుతున్నారు కావున ఆ రోడ్డుపై గ్రామస్తుల సహకారంతో 15 ట్రిప్పుల గ్రావెల్స్ ని ట్రాక్టర్ సహాయంతో వేయించ గా వేసిన గ్రావెల్స్ ని ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చదును చేసి రోడ్డుకు ఒక ప్రక్క డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేసారు . ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పిఓ జి .సు ధాకర్ కళాశాల సిబ్బంది ఎస్ శెట్టి ప్రసాద్ , కారం కృష్ణమోహన్ , అమృత రా వు , కృష్ణగారు విజయ మేడం , భద్రం ,రమేష్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు .

## రైతులకు అందుబాటులో యూరియా

- చర్ల వ్యవసాయ అధికారి ఏ లావణ్య



**చర్ల, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం చర్ల వ్యవసాయ అధికారి ఏ లావణ్య యాసంగి పంటలు వేసే రైతులకు యూరియాకి ఎటువంటి ఇబ్బంది లేదని పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూచర్ల మండలం పీఏ సి ఎస్ పరిధిలో 385 యూరియా బస్తాలు ఏ ఆర్ ఎస్ కె 240 ప్రైవేట్ డీలర్స్ వద్ద 666 సంచుల యూరియా నిల్వలు ఉన్నాయి అని యాసంగికి సరిపడ యూరియా పీ ఏ సి ఎస్ ద్వారా సరఫరా చెయ్యడం జరుగుతుంది.కావున రైతులు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేసారు .

## ఉత్తర ద్వారంలో వైకుంఠనాధుని దర్శనం





**చర్ల, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండల వ్యాప్తంగా వైష్ణవ ఆలయాలలో వైకుంఠనాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమాల ద్వారా ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులకు కలిగించారు. చర్ల ఆయిల్ బంక్ ఏరియాలో గల మారుతీ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నాలుగు గంటల నుండి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆ శ్రీమన్నారాయణుడి ఉత్తర ద్వార దర్శన పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఆలయ అర్చకులు వెంకటేశ్వరరావు జరిపించడం జరిగింది. వైకుంఠ నాధుని ఉత్తర ద్వార దర్శనానికై భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయాలకి చేరుకున్నారు ఆలయాలు గోవింద నామ స్మరణతో భక్తి పారవశ్యంలో భక్తులు ఆ శ్రీ మహావిష్ణువుని ఉత్తర ద్వార దర్శనాన్ని తిలకించి భక్తిశ్రద్ధలతో పూజించారు .ఈ పూజా కార్యక్రమాలు చర్ల మండలంలోని ఆయిల్ బంక్ ఏరియాలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో,గాంధీ బొమ్మ సెంటర్లోని రామాలయంలో, ఆర్ కొత్తగూడెంలోని రామాలయంలో, త్రికూట దేవాలయంలో, కొత్తూరు లోని రామాలయాల్లో అత్యంత వైభవంగా శ్రీమన్నారాయణ స్వామి ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులకు కల్పించారు.మార్గశిర మాసం శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని సర్వేకాదశి వైకుంఠ ఏకాదశి ముక్కోటి ఏకాదశి అంటారు. పుణ్యతిథి కావడం వల్ల దీన్ని మోక్షద ఏకాదశిగా పిలుస్తారు. ఇది సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించడానికి ముందు వచ్చే ఏకాదశి. సమస్త కోర్కెలు తీర్చే, పాపాలను హరించి మోక్షాన్ని ప్రసాదించే రోజు కావడంతో దీన్ని మోక్షద ఏకాదశి అని కూడా అంటారు. మహా విష్ణువు గరుడ వాహనుడై మూడు కోట్ల మంది (ముక్కోటి) దేవతలతో కలిసి భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శనమిస్తారు కనక దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చినట్టు అష్టాదశ పురాణాలు పేర్కొంటున్నాయి.వైకుంఠ ఏకాదశి రోజున ప్రతిఒక్కరూ బ్రాహ్మి ముహూర్తంలో లేచి స్నానాదులు పూర్తిచేసుకొని భక్తిశ్రద్ధలతో వైష్ణవ ఆలయాలు దర్శించి ముఖ్యంగా మహా విష్ణువును ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుంటే ఆయన అనుగ్రహంతో పాటు శుభాలు కలుగుతాయి అని వైకుంఠ ఏకాదశి రోజు విష్ణు సహస్రనామ పారాయణం చేయడం వల్ల సమస్త పాపాలు తొలగి భగవంతుడి అనుగ్రహం కలుగుతుంది అని ఉపవాసం ఉండి ఎవరైతే మహా విష్ణువును ఆరాధిస్తారో ఉత్తరద్వార దర్శనం చేసుకొని విష్ణు సహస్రనామ పారాయణం చేస్తారో వారికి దైవ అనుగ్రహం కలిగి మోక్షానికి మార్గం ఏర్పడుతుంది భక్తుల విశ్వాసం .

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**టేకుల ప ల్లి, డిసెంబ ర్3 0 , ప్రజాజ్యోతి:** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కోయగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అనుమతులు లేకుండా ట్రాక్టర్ తో ఇసుక తరలిస్తుండగా కుంటల్ల గ్రామము వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ట్రాక్టర్ను ఆపి వివరాల అడగగా తీసుకొస్తున్నటువంటి ఇసుకకు ఎటువంటి అనుమతులు లేవని డ్రైవర్ తెలపడంతో, ట్రాక్టర్ను సీజ్ చేసి ట్రాక్టర్ ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఐ నూరేళ్ల ముగింపు వేడుకను ఘనంగా జరుపుకుందాం

- జనవరి 18న సిపిఐ శత వసంతాల భారీ బహిరంగ సభ
- జనవరి 3నుండి 7వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాత
- విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా





**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి**

ఖమ్మం కేంద్రంగా జనవరి 18న జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభను ఉత్సాహభరితంగా జరుపుకుందామని, ఇందుకోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని గణేష్‌సాయి ఫంక్షన్ హాల్లో పాల్వంచ మండల, పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశం మంగళవారం నిర్వహించారు ,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రాని కంటే ముందే కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశ స్వతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎందరో కమ్యూనిస్టు యువ కిశోరాలు తన ప్రాణాలను పణంగా పెట్టారని , ఆనాటి నుండి నేటి వరకు పేదలు బడుగు బలహీన వర్గాలకు ఎర్ర జెండా అండగా ఉందని. భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు, నిత్యం ప్రజలతో మమేకమై ఉన్న ఈ పార్టీ మరో వందేళ్లు కూడా మనగలదు అనడానికి ఎలాంటి సందేహం లేదని, ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసే పార్టీలను ఎన్నేళ్లవరకైనా ప్రజలు ఆదరిస్తారని, అందుకు సిపిఐ ఏ నిదర్శనం అన్నారు. ఖమ్మం కేంద్రంగా జరిగే శతవసంతాల ముగింపు సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలిరానున్నారని, కవులు ,మేధావులు కళాకారులు ఈ వేడుకలో పాల్గొంటారని తెలిపారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి 3000 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లను కవాతు కోసం సిద్ధం చేస్తున్నాము అని తలిపారు. వేలాది మందితో నిర్వహించనున్న ఎర్ర కవాతుతో ఖమ్మం పట్టణం మరింత అరుణ వర్ణంగా మారనుందన్నారు. వందేళ్ల ముగింపు సందర్భంగా సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగనుందని అన్నారు, కమ్యూనిస్టులకు కాలం చెల్లిందంటూ అవాకులు చెవాకులు పేలిన వారికి ఈ వేడుక చెంప పెట్టు కానుందాన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఖమ్మం బహిరంగ సభ జయప్రదం కోరుతూ జనవరి 3నుండి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాత నిర్వహిస్తున్నట్లు తలిపారు. సిపిఐ చరిత్ర, పోరాటాలను ప్రతి ఒక్కరికి తెలిపే విధంగా ఇంటింటి ప్రచారం, నిధి సమీకరణ సాగుతుందని తెలిపారు. ఈ ముగింపు సభ దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలిచే విధంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి లక్షలాదిగా ప్రజలను కదిలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వీ పద్మజా, వేముల కొండలరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, వరక అజిత్, నిమ్మల రాంబాబు, శనగారపు శ్రీనివాసరావు, డి చెన్నయ్య, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, శెట్టి చేరాలు, ఎస్ ఏ రెహమాన్, వల్లపు యాకయ్య, జకరయ్య, బి.వి సత్యనారాయణ, తంతనపల్లి వెంకన్న, నాలా మల్లేష్, బాబురావు, జీ రవి, వేములపల్లి శ్రీను, చిల్ల కృష్ణ, ఉంద్రాతి రవి, ఆవుల సతీష్, కోటి తిరుపతయ్య, వేములపల్లి రాజాశేఖర్, బానోతు రంజిత్, రవి జర్పుల మోహన్, మలోత్ హరి, తేజవత్ వినోద్, చంచల్పురి శ్రీను, అమృతరావు, చందూలాల్, సీపీఐ సర్పంచులు, ఉప్ప సర్పంచులు వార్డు సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## చర్లలో సెక్టోరియల్ ఆఫీసర్ పర్యటన

- కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎన్ సతీష్ కుమార్





**చర్ల, డిసెంబర్ 30(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ ఎన్ సతీష్ కుమార్ చర్ల మండలం విద్యాశాఖ అధికారి పివి రమణ చర్ల మండల కేజీబీవీ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల , విద్యార్థుల హాజరు శాతాన్ని ఇంకా పెంపొందించాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల యొక్క మార్కులను ఆన్లైన్లో ఎంటర్ చేయాలని అదేవిధంగా పాఠశాలలకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్ లను పరిశీలించడం జరిగింది. పాఠశాలలోని సోలార్ ప్యానల్స్, ఐఎ ఫ్పి ప్యానల్స్, ఐటీసీ ల్యాబ్, ఆర్ ఓ వాటర్ ప్లాంట్ లను ఇతర మౌలిక వసతులను పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది . మధ్యాహ్న భోజనం క్వాలిటీని పరిశీలించిన అనంతరం జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ ఎన్ సతీష్ పదో తరగతి విద్యార్థుల యొక్క ప్రతిభా పాటవాలను పరిశీలించి వారికి ఒక గంట సేపు గణితంలో ఉన్న సందేహాలను నివృత్తి చేసారు .పరీక్షలకు అందరూ సిద్ధం గా ఉండాలని విద్యార్థుల అందరికీ పదవ తరగతి పరీక్షలు ఏ విధంగా రాయాలో సలహాలు సూచనలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఏ సుధాకర్, సిసిఓ బి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

**బూర్గంపహాడ్,డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి ):** మండలంలోని సారపాక గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో మంగళవారం బూర్గంపహాడ్ మండల కార్యవర్గ సమావేశం పేరాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పినపాక నియోజకవర్గం కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరావు లద్ద హాజరై వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించి భారత గడ్డపై 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18వ తారీకు లక్షలాది మందితో పెద్ద బహిరంగ సభ ఖమ్మంలోజరుగుతుందని ఈ బహిరంగ సభకు 45 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని జనవరి మూడో తారీకు సాయంత్రం నాలుగు గంటలకు సారపాక సెంటర్ కు ప్రచార జీప్ జాత చేరుకుంటుంది. కావున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాసంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి సబ్కం నాగేశ్వరావు ,మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం, మండల సీనియర్ నాయకులు సిద్ధార్థ సుబ్బారెడ్డి, ఎండి సాజిద్, బర్ల వెంకటేశ్వర్లు,బొర్రా రాఘవులు ,గాదే శీను, దాసరి మల్సూరు,వంకాయలపాటి నాగేశ్వరరావు, మేకల రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో శ్రీవారి దర్శనం

- భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే జారె దంపతులు



**దమ్మపేట, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి):** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన ధర్మపత్ని సమేతంగా తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం చేసుకున్నారు. హిందువులకు అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారి దర్శనం కలగడం అదృష్టమని భావిస్తూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని సేవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, సమగ్ర అభివృద్ధి కోసం శ్రీవారిని ప్రత్యేకంగా ప్రార్థించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే శక్తిని ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు.తిరుమల శ్రీవారి ఆలయంలో సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ అధికారులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## యాసంగిలో యూరియా కొరత లేదు



**టేకులపల్లి,డిసెంబర్30,ప్రజాజ్యోతి:** యాసంగిలో యూరియా కొరత లేదు అని ఇల్లందు ఏడిఏ లాల్చంద్,ఏవో అన్నపూర్ణ లు అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ టేకులపల్లి మండలంలో రైతులు యాసంగి పంటలు మొక్కజొన్న 10 వేల ఎకరాలు విస్తరణలో సాగు జరుగుతుందని వారన్నారు. అలాగే ఇతర పంటలు 3 వేల ఎకరాల్లో సాగు జరుగుతుంది అని తెలిపారు. యూరియా, వేరే ఇతర మందు కట్టలు గాని, పిచికారి మందులు గాని రైతులకు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. మండలంలో అక్టోబర్ నెల మొదటివారం నుండి ఇప్పటివరకు 12895 బస్తాలను, ప్రైవేటు వ్యాపారుల ద్వారా, ప్రభుత్వ సోసైటీల ద్వారా ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఇంకా 400 బస్తాలు నిల్వ ఉన్నట్లు తెలిపారు.ఎటువంటి పుకార్లను రైతులు నమ్మొద్దని వారు తెలియజేశారు.

## నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలి

- అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ విజయ్ సింహ రెడ్డి




**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి ):** నూతన సంవత్సర వేడుకలు ఎవరికి ఇబ్బందులు కలిగించేలా లేదా సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఉండరాదని అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ విజయ్ సింహ రెడ్డి అన్నారు. వేడుకల పేరుతో రహదారులపై కేక్ కట్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని, జరిమానాతో పాటు డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం, సైలెన్సర్ ద్వారా అధిక శబ్దాలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయరాదన్నారు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు పోలీసుల సహాయం కోసం 100 లేదా 112 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకుంటూ పోలీసులకు సహకరించాలని ప్రజలను ఎస్ఐ విజయ్ సింహ రెడ్డి కోరారు.

## వైభవంగా భజన మందిర్ లో ముక్కోటి

- వేకువజాము నుంచి భక్తుల ఉత్తర ద్వారా దర్శనం
- కోలాట నృత్యాల మధ్య స్వామి వారి ఊరేగింపు





**కొత్తగూడెం, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** శ్రీ పాండురంగ భజన మందిర్ లో వై కుంఠ ముక్కోటి ఏకాదశి వైభవంగా నిర్వహించారు. ముక్కోటిని పురస్కరించుకొని మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనాన్ని వేకువజాము నుంచి భక్తులు దర్శించుకున్నారు. సాయంకాలం కొత్తగూడెం ప్రధాన రహదారిపై కోలాట నృత్యాలతో శ్రీ వెంకటేశ్వరస్వామి, అమ్మవార్లను రథ పై శోభయాత్ర నిర్వహించారు. అధ్యంతం ఈ శోభయాత్ర నైనాఆనందంగా కొనసాగింది.

## నాగుపల్లిలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు





**దమ్మపేట, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామం లోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో మంగళ వారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ మూర్తులను ఆలయం వెలుపలికి తీసుకువచ్చి శేష పాన్పుపై ప్రత్యేకంగా అలంకరించి, ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు.ఉత్తర ద్వార దర్శనం అనంతరం స్వామివారి భజన బృందం కోలాటాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్, సభ్యులు, నాగుపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

- ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ విజ్ఞప్తి



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టీజీసెట్ –2026 ప్రవేశ పరీక్షకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైనట్లు స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్యామ్ కుమార్ తెలిపారు.అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2026–27 విద్యా సంవత్సరానికి గిరిజన గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి,అలాగే 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు (బ్యాక్‌లాగ్) ప్రవేశాల కోసం ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకుల పాఠశాలల్లో ఈ ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య,వసతి మరియు భోజన సదుపాయాలు, పాఠ్య పుస్తకాలు,యూనిఫాం, క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యా వాతావరణం,పోటీ పరీక్షలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించబడుతుందని తెలిపారు.దరఖాస్తులు ఆన్‌లైన్ విధానంలో మాత్రమే స్వీకరించబడతాయని, ఇందుకోసం https://tgcet.cgg.gov.in వెబ్‌సైట్‌లో అప్లై చేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పాల్వంచతో పాటు వివిధ మండలాల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ఈ సమాచారాన్ని విద్యార్థులకు విస్తృతంగా తెలియజేసి, ఎక్కువ మంది గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## మహంకాళిని సన్మానించిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్



**బూర్గంహాడ్,డిసెంబర్30 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ రవీంద్ర భారతిలో బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఉపసర్పంచ్ లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ఉప స ర్పంచ్ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావును ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులే పాలనకు పునాదులని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పం చ్ ఉపసర్పంచ్ ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తున్న ఉప సర్పంచ్ లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.మహంకాళి రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో సన్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి జిల్లా ఉప సర్పంచ్ ల హక్కులు గౌరవం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు ముదిరాజ్ సంఘ నాయకులు సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణం

- గణిత ప్రతిభలో వర్షిత ప్రథమ స్థానం



**దమ్మపేట, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి):** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో కొమరం వర్షిత ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి చేతులమీదుగా వర్షితకు ప్రథమ బహుమతి అందజేశారు.దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామానికి చెందిన కొమరం వర్షిత ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్నారు. వర్షిత తండ్రి కొమరం భద్రం బాలరాజుగూడెం గ్రామానికి చెందిన చిన్న రైతు. వర్షిత సాధించిన ఈ ఘనతపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కీసరి లక్ష్మీ, ఏపీపీసీ చైర్మన్ కోటేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## తిమ్మంపేట పంచాయతీ భవన అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన



**ములకలపల్లి, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామ పంచాయతీ కార్యాలయ అదనపు గదుల నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ తుర్రం శ్రీనివాస్ ఘనంగా శంకుస్థాపన చేశారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.గ్రామ పంచాయతీకి నూతన పాలకవర్గం ఎన్నికైన తర్వాత చేపట్టిన మొదటి అధికారిక కార్యక్రమం ఇదే కావడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న పంచాయతీ భవనం పాతది కావడంతో పాటు, రికార్డులు భద్రపరుచుకోవడానికి తగినన్ని స్టోర్ రూమ్‌లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ అదనపు గదుల నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనుల ప్రారంభం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయినాథ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు, వివిధ వార్డుల సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణానికి వినతి





**ములకలపల్లి, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి :** మండలంలోని కంపగూడెం గ్రామంలోని యుపిఎస్ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలకు ప్రహరీ గోడ నిర్మాణం చేసి గేట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన వివేకానంద బాలసభ సభ్యులు చౌటిగూడెం సర్పంచి తానం పద్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సర్పంచి దృష్టికి తీసుకెళ్లారు. బాల సభ సభ్యుల వినతి మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించిన సర్పంచి తానం పద్మ, కంపగూడెం అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ మంజూరు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే యుపిఎస్ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాల ఆవరణలోని బోరుకు మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని కూడా ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, నాయకులు గడ్డం బాబురావు, తానం భాస్కర్, తానం చెంచయ్య, గుడ్ షెఫర్డ్ సంస్థ సభ్యులు సాగర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# చీకటి వీధులకు వెలుగులు

- **జగన్నాథపురం గ్రామ పంచాయతీలో వీధి లైట్ల ఏర్పాటుకు శ్రీకారం..... సర్పంచ్ కుంజా వినోద్**





**ములకలపల్లి, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి :** మండలంలోని జగన్నాథపురం గ్రామ పంచాయితీలో గత కొంతకాలంగా చీకటితో నిండిన వీధులు ఇక వెలుగులతో కళకళలాడనున్నాయి. గ్రామంలో వీధి లైట్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించిన నూతన సర్పంచ్ కుంజా వినోద్ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం గ్రామ పంచాయితీ పరిధిలోని కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయం ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభానికి తొలి వీధి లైట్‌ను బిగించి వీధి లైట్ల ఏర్పాటు కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ, గ్రామంలో సరైన లైటింగ్ సదుపాయం లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు భద్రతా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే వీధి లైట్ల ఏర్పాటు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

## వైభవంగా ఉత్తర ద్వార దర్శనం

- **అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో భక్తుల సందడి**







**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కూడా ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులకు ఆలయాల్లోకి ప్రవేశం కల్పించి ఉత్తర ద్వార దర్శన భాగ్యం కల్పించారు. మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రెండు ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ పూజలు నిర్వహించగా స్వామివారు అత్యంత శోభాయమానంగా దర్శనమిచ్చారు.ఉదయం 9 గంటల తర్వాత స్వామివారి ఊరేగింపు వాయిద్యాలు, తాళ మేళాలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా కేరళ వాయిద్యాలు, నృత్యాలు ప్రదర్శించగా అవి భక్తులను, గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తి వాతావరణం నెలకొని, భక్తులు భజనలు, నామస్మరణలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సవంగా మార్చారు. ఊరేగింపులో పాల్గొన్న భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించి ఆశీస్సులు పొందారు.ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సమన్వయంతో ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. భక్తుల భద్రత కోసం స్వచ్ఛంద సేవకులు సేవలందించారు.

## మాట తప్పని వార్డు మెంబర్ బానోత్ రాంప్రసాద్





**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):** కొత్త సంవత్సరానికి తనను గెలిపించిన వార్డులో వెలుగులు నింపాలని.పాండురంగాపురం తండా గ్రామ పంచాయతీ 8వ వార్డు మెంబర్‌గా ఎన్నికైన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చర్యలు ప్రారంభించినట్లు బానోత్ రాంప్రసాద్ తెలిపారు. స్థానిక ఎన్నికల 8వ వార్డు మెంబెర్ గా ప్రచార సమయంలో చేసిన వాగ్దానాల మేరకు వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధి,వీధి దీపాలు,త్రాగునీటి సమస్యల పరిష్కారం,పారిశుధ్య పనులు మెరుగుదలపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కారం చూపడమే తన ప్రాధాన్యత అని ఆయన అన్నారు.అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని,అందరి సహకారంతో 8వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని బానోత్ రాంప్రసాద్ స్పష్టం చేశారు.